# GOVT.DEGREE COLLEGE MARIPEDA MAHABUBABAD DIST
# KAKATIYA UNIVERSITY
2022-23 (A.Y)

# మన ఊరు - మన చరిత్ర

| | | |
|---|---|---|
| గ్రామం | : | తానంచర్ల |
| మండలం | : | మరిపెడ |
| జిల్లా | : | మహబూబాబాద్ |
| రాష్ట్రం | : | తెలంగాణ |
| అసెంబ్లీ | : | డోర్నకల్ నియోజకవర్గం |
| ఎం.పి | : | మహబూబాబాద్ నియోజకవర్గం |

| S.NO | NAME OF THE STUDENT | FATHER NAME | COURSE | H.T. No |
|---|---|---|---|---|
| 01 | B. PRAVEEN KUMAR | SHANKAR | B.Com(CA) 3rd Year | 470 21 2001 |
| 02 | L. VENKATESH | LALA | B.Com(CA) 3rd Year | 470 21 2010 |
| 03 | G. KALYAN | SREENU | B.Com(CA) 3rd Year | 470 21 2004 |
| 04 | B. MAINA | JAI PAL | B.Com(CA) 2nd Year | 470 22 2003 |
| 05 | B. SANGEETHA | BAVSINGH | B.Com(CA) 2nd Year | 470 22 2008 |
| 06 | O. SAI TEJA | YAKAIAH | B.Com(CA) 1st Year | 470 23 2001 |

పర్య వేక్షణ అధికారులు:

1. **M. VEERANNA, Lecturer in Commerce.**
2. **G. VENKATA REDDY, Lecturer in Commerce.**

# మన ఊరు - మన తానంచర్ల

తానంచర్ల అనే గ్రామం మండల కేంద్రమైన మరిపెడ నుండి 12 కి.మీ దూరం లోను, సమీప పట్టణమైన వరంగల్ నుండి 70 కి.మీ దూరంలోను, మహబూబాబాద్ నుండి 45 కి.మి దూరంలోనూ, కొత్తగా ఏర్పడిన సూర్యపేట జిల్లా నుండి 35 కి.మీ దూరంలో ఉంటుంది.

2016 అక్టోబర్, 11 న చేసిన తెలంగాణ జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ముందు ఈ తానంచర్ల గ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఇదే మరిపెడ మండలంలో ఉండేది. ప్రస్తుతం ఈ గ్రామం కొత్త జిల్లా అయిన మహబూబాబాద్ జిల్లాలో ఉంది. ఈ గ్రామం సూర్యపేట జిల్లాకు సరిహద్దులో ఉంటుంది.

<u>గ్రామ జనాభా :</u>

2011 భారత జనగణన గణాంకాల ప్రకారము, ఈ గ్రామంలో 1315 ఇండ్లతో 4817 జనాభా కలిగి 1798 హెక్టరుల్లో విస్తరించి ఉంది. ఈ గ్రామంలో పురుష జనాభా 2424 , స్త్రీల జనాభా 2393. ఇందులో అక్షరాస్యులు 1614. అందులో పురుషులు – 959, స్త్రీలు – 655. ఈ గ్రామంలో SC జనాభా 372, ST జనాభా 3653 గా వుంది. పని చేసే వారి జనాభా శాతం 56.30%.

## I. భౌగోళిక నైసర్గిక స్వరూపం:

**జలవనరులు:**

తానంచర్ల గ్రామానికి ప్రక్కనే పాలేరు ఏరు ప్రవహిస్తూ ఉంటుంది. ఈ పాలేరు ఏరు ద్వారా తానంచర్ల గ్రామ ప్రజలకు మరియు తానంచర్ల గ్రామ చుట్టు ప్రక్కల ఉన్న సుమారుగా 14 తండా వాసులకు జీవనాదారమై, వ్యవసాయానికి ఈ పాలేరు ఏరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఏరులో ప్రవహించే నీరు ద్వారా ఈ గ్రామ చుట్టు పక్కల ఉన్న వ్యవసాయదారులు వివిధ పంటలను సంమృద్ధిగా పండించుకుంటారు. ఈ ఏరు ద్వారా గ్రామాలు పంట పొలాలతో కలకలాడుతూ ఉంటాయి. అదే విధంగా మత్స్యకారుల జీవనాధారమైన చేపల వేటకు, సాగు, తాగు, పశువులకు కూడా ఈ ఏరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అదే విధంగా ఈ గ్రామానికి చెప్పుకోదగిన మరొక జల వనరు 'మామిండ్ల చెరువు'. ఈ చెరువు ద్వారా కూడా వ్యవసాయం, పంటలకు నీరు అందుతుంది. చేపల పెంపకం జరుగుతుంది మరియు నల్ల రేగడి సంవృద్ధిగా లభిస్తుంది.

ఈ గ్రామానికి జల వనరులుగా ఉపయోగపడే కుంటలలో మాల కుంట, రాజయ్య గారి కుంట మరియు గూరెడు కుంట ముఖ్యమైనవి.

ఈ ప్రాంతంలో వ్యవసాయరంగానికి చెరువులు, కుంటలు కాక వ్యవసాయ బావులు, బోరు బావులు కూడా ఉపయోగపడుతాయి. తానంచర్ల గ్రామ సరిహద్దులో బావులు, చేద బావులు, బోరు బావులు చాలా సులువుగా తవ్వడానికి ఈ నేలలు అనుకూలమయినవి.

**సహజ వనరులు:**

ఈ తానంచర్ల గ్రామానికి కొండలు, గుట్టలు ఉంటాయి. తానంచర్ల గ్రామం అనేది గిరిజన ప్రాంతంలో ఉండి గిరిజనులతో విస్తరించి ఉంటుంది. ఇక్కడ బంజర భూములు ఉండి ఈ భూములను ఎక్కువగా పోడు వ్యవసాయంగా గిరిజనులు మలుచుకుంటారు. అదే విధంగా వ్యవసాయోగ్యమైన భూములు, గ్రామానికి సంబంధించిన భూములు మరియు నివాస

ప్రాంతాలు ఎక్కువగా ఉంటాయి. ఈ రకమైన భూములు, అడవులు ఉండటం వలన గ్రామ ప్రజలు వ్యవసాయం ఎక్కువ చేస్తుంటారు మరియు వలసలు తక్కువగా వెళుతుంటారు.

## II. చారిత్రక అంశాలు:

ఆ గ్రామం ప్రక్కనే ఏరు ప్రవహిస్తూ ఉండేది. ఆ ఏరులో పూర్వికులు స్నానాలు చేసుకునే వారట. అదేవిధంగా ఆ గ్రామ సరిహద్దులు, చెరువులు, కుంటలు కూడా అధికంగా ఉండేవట. అక్కడి ప్రజలు పూర్వకాలంలో వ్యవసాయం మరియు ఇతర అవసరాల కోసం ఈ చెరువులను, కుంటలను ఉపయోగించుకునేవారట. ఆ గ్రామం చుట్టు ఎప్పుడు నీరు ప్రవాహిస్తూ ఉండేదట. ఆ సందర్భంలోనే ఆ గ్రామస్తులు వారి గ్రామానికి ఒక పేరును నామకరణం చేశారట. వారు ఏరును ఉపయోగించే తీరు ద్వారా 'తానం' మరియు ఆ గ్రామానికి చాలా చెరువులు, కుంటలు ఉండటం వలన 'చర్ల' అనే పదాలను జోడించి ఆ గ్రామానికి తానంచర్ల' అనే గ్రామం పేరును నామకరణ చేసారట. ఈ సమాచారం కేవలం గ్రామ పెద్దల ద్వారా సేకరించింది మాత్రమే. దీనికి ఎలాంటి శాసనాధారాలు లేవు. ఈ గ్రామానికి పూర్వం పెట్టిన పేరే కొనసాగుతుంది. ఎలాంటి మార్పు ఈ గ్రామానికి సంబందించిన పేరులో లేదు. ఈ తానంచర్ల గ్రామం ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో ఉంది. మహబూబాబాద్ జిల్లా సరిహద్దులో చివరి గ్రామం ఈ తానంచర్ల గ్రామం. ఈ గ్రామం తర్వాతా సూర్యపేట జిల్లా ప్రారంభం అవుతుంది.

### తానంచర్ల దేవాలయాలు – వాటి చరిత్ర :

తానంచర్ల గ్రామంలో ఈ క్రింది దేవాలయాలు కలవు.

### ఆంజనేయ స్వామి దేవాలయం :

ఈ దేవాలయం దాదాపు 80 సంవత్సరాల పూర్వమే ఈ గ్రామం లో నిర్మాణం చేయబడింది. ఈ దేవాలయం రాను రాను కొంచెం నిరుపయోగంగా ఉండడం వల్ల గ్రామ పెద్దల సహాయంతో ఆంజనేయస్వామి దేవాలయాన్ని 15 సంవత్సరాల క్రితం గ్రామానికి సంబందిచిన బస్సు ప్రాంగణానికి దగ్గరలో నిర్మించారు. ప్రస్తుతం ఈ దేవస్థానం ఈ ప్రదేశంలోనే కొనసాగుతుంది.

**శివాలయం** :

ఈ దేవాలయం కూడా దాదాపు 50 సంవత్సరాల క్రితం నిర్మించారు. ఈ దేవాలయం గ్రామం నడి బొడ్డున ఉంటుంది. ఈ దేవాలయంలో శివునితో పాటు, ద్వజ స్తంభం మరియు నవగ్రహ విగ్రహాలు కలవు.

**ముత్యాలమ్మ దేవాలయం:**

ఈ దేవాలయం కూడా చాలా పూరాతనమైనది. ఇది గ్రామానికి చివరల్లో ఉంటుంది.

పై దేవాలయాలతో పాటు వివిధ కులాల వారు వివిధ దేవుళ్ళను పూజించుకుంటారు. ఇందులో కాటమయ్య దేవుడు, పెద్దమ్మతల్లి, సవార్ లక్ష్మి తల్లి, క్రీస్తు, అల్లా మొదలగునవి. అలాగే గంగ భవాని జాతర ఈ తానంచర్ల గ్రామానికి మరియు పరిసర ప్రాంతాలకు చాలా విశిష్టత సంతరించుకుంటుంది.

## III. ఆర్థిక అంశాలు.

తానంచర్ల గ్రామంలో గ్రామ ప్రజలు అధికశాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవించేవారు వ్యవసాయంతో పాటు వివిధ కుల వృత్తుల మీద ఆధారపడి జీవిస్తూ ఉంటారు.

**రజకులు:**

చాకలి వృత్తి పల్లెలలో చాలా ప్రధానమైన వృత్తి. ఈ గ్రామంలో సాంప్రదాయమైన పనులు చాకలి లేనిదే జరిగేవి కావు. వీరి ముఖ్యమైన పని గ్రామంలో ఉన్న ప్రజల బట్టలను ఉతికి తీసుకరావడము. సాయంకాలం ఆ చాకలి వచ్చి ప్రతి ఇంటి వద్ద కొంత అన్నం, తీసుకువెళ్ళి వారి కుటుంబ పోషణ సాగించేవారు. అదేవిధముగా గ్రామంలో జరుగు వివాహం, శుభ, అశుభ కార్యాలలో ను చాకలి పాత్ర ముఖ్యమైనదిగా ఉండేది. కాని ప్రస్తుతం ఈ కుల వృత్తి కొంత మేరకు కనుమరుగై పోతుంది.

మంగలి:

ఈ వృత్తి కూడ నాటి సమాజంతో పాటు ఈ గ్రామంలో కూడ ప్రధామైన వృత్తిగా భావించేవారు. వీరు ప్రతిసారి ప్రతిఫలం ఆశించకుండా గ్రామంలో ఉన్న పురుషులకు క్షౌరం చేసే ఆనవాయితీ ఉండేది. ఇందుకు ప్రతిఫలంగా సంవత్సరం చివర వరి ధాన్యాల రూపంలో (కట్టడి) తీసుకునేవారు. ఇదే కాకుండా గ్రామంలో ఉన్న ఇళ్లలో జరిగే వివాహ శుభ, అశుభ కార్యక్రమాలలో వీరి పాత్ర చాలా ఉండేది.

కుమ్మరి :

ఈ వృత్తి వారు కుండలను తయారు చేసి గ్రామ ప్రజలకు, తండావాసులకు అందచేసేవారు. మట్టిలో, కుమ్మరి వామిసహాయంతో కుండలను తయారుచేవారు. ఈ వృత్తి వారు చాలా అవసరము. కుండలను అమ్ముకోవడం వారు తమ జీవన పోషణ చేసుకునేవారు. ఇప్పటికి కూడా వీరి ప్రాధాన్యత. ఇలానే కొనసాగుతుంది.

కమ్మరి:

వీరి వృత్తి గ్రామ సరిహద్దులలో లభించే కలపతో, గ్రామ ప్రజలకు అవసరమైన పనిముట్లను అందజేయడము. ఇందుకు ప్రతిఫలం దాన్యం రూపంలో మరియు డబ్బుల రూపంలో, వస్తువులను పొందేవారు. యంత్ర పరికరాలు వచ్చిన తర్వాత వీరి ప్రాధాన్యత కొంత మేరకు తగ్గిపోయింది. పూర్వకాలం వీరు మోట గిరుక, నాగళ్ళు, మంచాలు, తలుపులు, కిటికిలు మరియు చిన్న పిల్లలకు ఆట వస్తువులు తయారు చేసేవారు.

వడ్రంగి:

వ్యవసాయానికి అవసరమైన పనిముట్లను తయారు చే సేవారు. వడ్రంగి కొలిమి, బొగ్గుల సహాయంలో నాగలి కర్రులు, కత్తులు, పారలు, గడ్డపారలు, కొడవళ్లు, అందించేవారు. ప్రస్తుతము రెడిమెడ్ గా మార్కెట్లో లభ్యమవుతున్నా నేపథ్యంలో వృత్తి తన ప్రాధాన్యతను కొంతమేరకు కొల్పోతుంది అని చెప్పవచ్చు.

పద్మశాలి:

వీరు మగ్గాల సహాయంతో బట్టలను తయారు చేసి గ్రామ గ్రామాలకు తిరిగి బట్టలను అమ్ముకొవడం ద్వారా వారి జీవనాన్ని కొనసాగించేవారు. ప్రస్తుతం సాంచాల సహాయంతో నేత బట్టలను తయారు చేస్తున్నారు. ప్రస్తుత కాలంలో రెడిమెడ్ దుస్తులు మార్కెట్లో లభిస్తుండటంతో ఈ వృత్తి తన ప్రాధాన్యతను కోల్పోతుంది. తెలంగాణ ప్రభుత్వం నేత బట్టలకు రాయితీలు కల్పించి ఈ వృత్తిని కాపాడే ప్రయత్నం చేస్తుంది.

హరిజనులు:

వీరి ప్రధాన వృత్తి చెప్పులు తయారు చేయడం, తోలు చేసిన విడి బాగాలు తయారు చేయడం. మోట బోక్కునకు అవసరమైన వస్తువులను, సామాగ్రిని ప్రజలకు అందించేవారు. ఇందుకు ప్రతిఫలంగా ధాన్యలను తీసుకునే . గ్రామ ప్రజలకు ఏదైనా సమాచారాన్ని అందజేయాలన్న వీరు డప్పు కొట్టి డప్పు ద్వారా తెలిపజేస్తారు. గ్రామంలో ఎవరైనా చనిపోయినప్పుడు వారి దహన సంస్కార కార్యకలాపాలను వారే చేస్తారు. రెడిమెడ్ చెప్పల రాకతో ఈ వృత్తి ద్వారా జీవనం కొనసాగించేవారు గ్రామంలో తగ్గిపోయారు.

పై వృత్తులతో పాటు గౌడ్లు,యాదవులు, మదిరాజులు, వైశ్యులు, రెడ్డి సామాజిక వర్గం మరియు గిరిజనులు తమ వృత్తుల ద్వారా జీవనాన్ని కొనసాగిస్తూన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ కుల వృత్తుల వారిని ప్రోత్సహించడానికి అవసరమైక పనిముట్లను,మరియు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పింస్తుంది.

విద్యుత్ సౌకర్యం:

తానంచర్ల గ్రామానికి విద్యుత్ సౌకర్యం 80వ దశకంలో కల్పించబడినది . అంతకు పూర్వం దీపాలు, లో జీవనం సాగించే వారు. ఈ గ్రామంలో ఉన్నత పాఠశాల 1955 లో ఏర్పడింది. కాని పాఠశాలకు విద్యుత్ సౌకర్యం లేదు. పాఠశాలకు విద్యుత్ సౌకర్యం 2000 సంవత్సరం లో కల్పంచబడింది. తర్వాత పాఠశాల స్థితిగతులు చాలా మెరుగు పడినాయి.

## వీధి దీపాలు:

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం గ్రామంలో వీధి దీపాలు  ఉండేవి కావు. రాత్రి వేళలలో టార్చిలైట్ల సహాయంతో, జీవనం సాగించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రతి వీధి వీధికి దీపాల సౌకర్యం కల్పించబడి గ్రామం రాత్రి వేళలలో విద్యుత్ కాంతులతో విరాజిల్లుతుంది.

## పండ్ల తోటలు:

తానంచర్ల  గ్రామంలో సాంప్రాదాయకమైన మామిడి, జామ, నిమ్మ తోటలు తో పాటు ఆధునికంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రభుత్వం ఇచ్చే రాయితీ సౌకర్యాలతో ఫామాయిల్, మరియు మల్బరి తోటలు విరివిగా సాగుచేయబడుతున్నాయి.

## వ్యాపారాలు, వినోదాలు:

పూరాతన కాలంలో వైశ్యులు కిరాణ దుకాణాలు నెలకొల్పి గ్రామ ప్రజలకు కావలసిన అవసరాలు నేరవేర్చినారు. ప్రస్తుతం అన్నీ కులాల వారు కిరాణం షాపులు, ఫెర్టిలైజర్ షాపులు, కోళ్ల ఫారమ్ లు ఆటోమోబైల్ షాపులు, మెడికల్ షాపు , హోటల్ వ్యాపారాలు నడిపిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామంలో పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం నెలకొల్పబడింది. గ్రామంలో యువకులు, విద్యార్థులు క్రికెట్, కబడ్డీ, వాలిబాల్, బాల్ బ్యాట్ మెంట్ మరియు షెటిల్ ఆడూచూ ఆహ్లాదకరమైన, ఆరొగ్యకరమైన జీవితాన్ని గడుపుతున్నారు.

## పంటలు:

తానంచర్ల  గ్రామస్తులు వ్యవసాయంలో పండించే పంటలలో భాగంగా వివిధ పంటలను పండించేవారు. వాటిలో ముఖ్యమైనది వరి, పత్తి, మిరప, వేరుశెనగ, కంది, పెసలు, అపరాలు,

మొక్కజొన్న ,జొన్న, సజ్జలు, రాగులు, పొద్దు తిరుగురు, మినుములు, ఉల్లి, వెల్లి, అనుములు, జనపనార, గోగులు మొదలగునవి పండించేవా . ఈ పంటలు పండించడానికి నల్లరెగడి నేలలు, ఎర్రనేలలు, మాగాణీ అందుబాటులో వున్నాయి. గతంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడం వలన మోట బావులు, ఆయిల్ ఇంజన్లు, ఏటి కాలువలు, చెరువు కాలువల ద్వారా మాత్రమే ఖుష్కి పంటలు పండించేవారు. వరిసాగు తక్కువగా ఉండేది. విద్యుత్ సౌకర్యం వచ్చిన తర్వత బోరు బావులు , కెనాల్ వాటర్ , చెరువుల ద్వారా వరి ని అధికంగా పండించటం మొదలుపెట్టారు. వాణిజ్య పంటలకు మార్కెటింగ్ ఎక్కువగా ఉండటం వలన పత్తి , మిరప సాగు ఎక్కువ అయ్యాయి.

**పశు పోషణం:**

తానంచర్ల గ్రామంలో పూర్యం లో పుష్కలమైన పాడిపంటలు, గొర్రెలు, బర్రెలు, ఆవులు, కోళ్ళ పెంపకము ప్రతి ఇంటివారు చేపట్టినారు. జంతువుల ఎరువులతో ఎలాంటి క్రిమి సంహరక మందులు వాడకుండా పంటలు పండించి ఆరోగ్యకరమైన జీవితాన్నీ అనుభవించేవారు. ఎడ్ల బండ్ల సహయంతో వారు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి ప్రయాణం చేసేవారు. ఆదే విధంగా బండి బాడుగల ద్వారా డబ్బును సంపాదించుకునేవారు. పాలను అమ్మకోవడం, వెన్న ద్వారా ఆదాయం సంపాదించుకునేవారు. ఎడ్ల కొట్టాలలో, కొళ్ళగూడును నిర్మించి, కొళ్ళను పెంచి ఆదాయంను ఆర్జించేవారు. వీటిని ఆహారముగా ఉపయోగించేవారు. ఆవులను లక్ష్మి గా భావించి పెంచుకొనేవారు. వాటి పాలను, వెన్నను, పెరుగు ఆహారంగా తీసుకునేవారు.

**గ్రామీణ పారిశుద్ధ వ్యవస్థ:**

**నాడు:**

తానంచర్ల గ్రామంలో పూర్వకాలంలో పారిశుధ్య వ్యవస్థ అమలు లో ఉండేది కాదు పరి శుద్ధమైన నీరు,సైడ్ కాలువలు సక్రమంగా లేకపోవడం వలన ప్రజలు మలేరియా, టైఫాయిడ్, డయేరియా వాంతులు కలరా, మొదలగు వ్యాధులు సక్రమించేవి. వ్యర్థ పదార్థాలను వీధుల వెంబడి వేసేవారు. డంపింగ్ యార్డులు అందుబాటులో ఉండేవి కావు. బహిరంగ మలవిసర్జన,

ఇంకుడు గుంతలు లేకపోవడం వలన వ్యర్థమయిన నీరు వీధుల వెంబడి ప్రవహించేది. పచ్చదనం - పరిశుభ్రత కూడా క్రమంగా ఉండేది కాదు.

**నేడు:**

1985 JRY పథకంను రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న కాలంలో ప్రవేశ పెట్టబడింది. అప్పటినుండి కేంద్ర ప్రభుత్వం నిధులను గ్రామాలకు నేరుగా చేరవేసే సౌకర్యం ఏర్పడింది. అప్పటి నుండి త్రాగు నీటి కొరకు బావులు, బొర్లు, వేయించి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించారు. సైడ్ కాలువల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం మొదలగు సౌకర్యాలు కల్పించబడినవి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తరువాత గ్రామ పారిశుద్ధ వ్యవస్థలో మార్పులు చోటు చేసుకున్నాయి. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన త్రాగు నీరు గ్రామానికి కల్పించబడింది. సైడ్ కాలువల నిర్మాణం, రోడ్డులు, సిమెంట్ డంపింగ్ యార్డ్ సౌకర్యం, వైకుంఠ దామం, పల్లె ప్రకృతి వనం ఇంకుడు గుంతలు,పచ్చదనం - పరిశుభ్రత, బందెర దొడ్డి సౌకర్యం గ్రామానికి కల్పించబడింది.

**IV. సామాజిక అంశాలు:**

<u>గ్రామ ప్రజల జీవన స్థితిగతులు:</u>

గ్రామ ప్రజల యొక్క జీవన విధానం పూర్వకాలంలో చాలా మెరుగుగా ఉండేది. ప్రజలు ఇరుగు పొరుగు వారు మంచి సోదర భావంతో ఉంటూ వారి మధ్య అవసరాలను వస్తు మార్పిడి రూపంలో తీర్చుకునేవారు. గ్రామంలో ఏ ఒక్కరి ఆపద వచ్చిన ఈ గ్రామస్తులందరు పాలు పంచుకునేవారు. కానీ ప్రస్తుతం, పరిస్థితులు మెరుగవుతున్న కొద్ది, ప్రజల మధ్య స్నేహ భావం లోపిస్తున్నది. దీనికి కారణం కుటుంబ వ్యవస్థ పెరగడం, జనాభా పెరుగుదల. అందువల్ల గ్రామ ప్రజలు పట్టణాలకు వలసలు వెలుతున్నా . ఏది ఏమైన గ్రామంలో ఉన్న ప్రజల జీవన స్థితి గతులు జీవన విధానం గతంతో పోల్చుతే కొంత మెరుగుగా ఉందనే చెప్పవచ్చు.


## కుల వృత్తుల మధ్య సమన్వయం:

తానంచర్ల గ్రామంలో కులవృత్తుల మధ్య సమన్వయం చాలా పటిష్టంగా ఉండేది. ఈ గ్రామంలో తమ కుల వృత్తి ఆధారంగా తయారు చేసిన వస్తువులను మరొక కులవృత్తికి అవసరపడే విధంగా సహాకరించుకునేవారు. ప్రస్తుతం కూడా ఈ విధానం కొనసాగుతూనే ఉంది.

## V. సాంస్కృతిక అంశాలు:

### గంగా భవాని జాతర:

ఈ జాతర తానంచర్ల గ్రామానికి మరియు దాని చుట్టు పక్కల గ్రామాలకు చాలా విశిష్టతను కలిగిఉంది.




- కొన్ని వందల సంవత్సరాల క్రితం తానంచర్ల గ్రామం నందు గంగ దేవమ్మ దేవత వెలిసిందని పూర్వికుల అభిప్రాయం.
- కాని కొన్ని అనివార్య కారణాల వలన ఇక్కడి గ్రామస్తులు గంగ దేవమ్మ (గంగా భవాని) పండుగను జరుపుకోలేకపోయారు.
- మళ్ళి కొన్నాళ్ళకు ఇక్కడ దేవుడు వెలిసిన స్థలంలో ఒక వ్యక్తి చెట్టును కొట్టివేయడం జరిగిందట, అప్పుడు అక్కడ (ఆ ప్రదేశంలో) పెద్ద పెద్ద రాళ్ళు బయటపడినాయట. ఆ రాళ్ళను తోలగించి వెళ్ళి మరుసటి రోజు అక్కడికి వచ్చి చూశారట, అయినా కూడా అక్కడ అలాగే ఆ రాళ్ళు ఉండడం జరిగిందట.
- అప్పుడు తానంచర్ల గ్రామస్తులు మరియు చుట్టు ప్రక్కల గ్రామస్తులు, తండాల వాసులు చాలా ఆశ్చర్యానికి గురి అయ్యారట. అప్పటి నుండి ఈ గ్రామ ప్రజలు ఆ రాళ్ళను దేవి మహాత్యంగా భావించి పండుగ గా జరపడం ప్రారంభించారట.
- చిన్న చిన్నదిగా జరిపిన ఈ జాతర పది సంవత్సరాల్లో పెద్ద మహా జాతరగా ఆవిర్భవించిందని గ్రామ ప్రజల ద్వారా అందిన సమాచారం. ఈ మహా జాతరలో ప్రధానంగా రెండు గ్రామస్తుల యాదవ ప్రజలకు ప్రాధన్యత ఉంటుంది. అవి తానంచర్ల గ్రామం ఒక వంతు మరియు తానంచర్ల గ్రామం ప్రక్కనే ఉన్న మాచనపల్లి గ్రామ యాదవులు మరోక వంతు.

- ఈ జాతరను ఏడు విడిచి ఏడు (సంవత్సరం విడిచి సంవత్సరం) జరుపుకుంటారు. ఇక్కడ ప్రస్తుత అమ్మవారికి గుడి నిర్మించారు.
- ఈ ప్రదేశంలో ప్రధానంగా గంగమ్మ తల్లి,మల్లన్న దేవుడు, ఎల్లమ్మ తల్లి, శివుడు విగ్రహాలు కన్పించడం జరుగుతుంది.
- జాతర జరిపే సంవత్సరంలో ఉగాది పండుగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం రోజున ఆ గ్రామానికి సంబందించిన ప్రధానంగా యాదవుల ఆధ్వర్యంలో "జిట్టి" పోస్తారు.
- జిట్టి పోసిన తర్వాత మధ్యలో మరొక ఆదివారం వదిలేసి ఆ తర్వాత వచ్చే ఆదివారం రోజున రాత్రి తానంచర్ల  గ్రామస్తులు మరియు ఆ చుట్టు పక్కల గ్రామస్తులు అమ్మ వారి అలంకారాలతో కూడిన గంపలను డప్పు చప్పుల్లతో, గ్రామస్తులు గజ్జెల లాగులను దరించి డ్యాన్స్ తో అమ్మవారి గుడి వద్దకు చేరుకుంటారు.
- చేరుకున్న మరుసటి రోజు అనగా సోమవారం రోజున తానంచర్ల గ్రామ ప్రజలు, ఆ చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు నూతన దుస్తువులను దరించి అమ్మవారికి మట్టి కుండల లో భోసం వండి, అలంకరించుకొని గుడి చుట్టు ఆ భోసంతో ప్రదర్శనలు చేసి చెల్లించుకుంటారు.
- ఈ జాతర సందర్బంగా ఆ గ్రామ ప్రజలు తమ బంధువులను, ఆడపడుచులను తమ ఇళ్ళలోకి పిలుచుకుని కొత్త దుస్తువులను పెట్టుకుంటారు.
- భోనాలు చెల్లించుకున్న తర్వాత అమ్మవారికి యాట పోతులను, కోళ్ళను బలి ఇచ్చుకొని గ్రామస్తుల మొక్కులను చెల్లించుకొని అమ్మవారి ఆవరణంలోనే వండుకొని తింటారు.
- ఆ తర్వాత రోజు అనగా మంగళవారం రోజున అమ్మవారి దగ్గర ప్రధాన పాత్ర పోషించే యాదవులు 'ఒగ్గు వారిచే' పట్నాలు వేయించి కథలు చెప్పిస్తారు. భక్తులందరు అమ్మవారి దగ్గరికి చేరుకొని ఆ కథలను వింటారు.
- యాటపోతును 'జోగు' పెడుతారు (పట్టుకోకుండా దానంతటత అదే పండుకునే విధంగా చేస్తారు)
- పెళ్ళిళ్ళు కాని పురుషులకు త్వరగా పెళ్ళికావాలని విచిత్రమైన వేశాలతో అమ్మవారి దగ్గర ఉంచుతారు.
- మొత్తంగా మూడు రోజులు జరుపుకొనే పండుగ ఇది.

- ఈ మూడు రోజులు (ఆది, సోమ, మంగళ) భక్తులందరూ భక్తి శ్రద్ధలతో అమ్మవారి పూజించుకుంటారు.
- తానంచర్ల, బికు మళ్ళ, మాచనపల్లి మరియు ఆ చుట్టూ ప్రక్కల ఉన్న చాలా ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఈ మహా జాతరకు విచ్చేస్తారు.
- ఇక్కడ అమ్మవారిని దర్శించుకుంటే తాము కోరుకున్న కొరికలు తీరుతాయని, ఇక్కడి ప్రజల విశ్వాసం.
- మన తెలంగాణా రాష్ట్రంలో ఈ జాతర కూడా ఒక చెప్పుకోదగినదని చెప్పవచ్చును.
- విచిత్రం ఏమిటంటే ఈ అమ్మవారి ఆలయం ప్రక్కనే ఒక ఏరు ప్రవహిస్తూ ఉంటుంది. భక్తులు ఈ ఏరులో స్నాన వాటికలు కూడా ఏర్పాటు చేసుకుంటారు.
- యాదవులే కాకుండా సాధారణ ప్రజలు, అన్ని కులాల వారు కూడా ఈ పండుగను జరుపుకుంటారు.
- పూర్వం కన్నా ఎక్కువగా ప్రస్తుతం ఈ పండుగను అధిక సంఖ్యలో జరుపుకుంటున్నారు.
- ప్రతి ఆదివారం కూడా జనం ఈ గంగమ్మ తల్లి గుడి దగ్గరికి వచ్చి మొక్కలు చెల్లించుకుం -టున్నారు.
- భక్తులకు అడిగిన కోరికలను కాదనకుండా ప్రతిది తీరుస్తున్నదని ప్రజల ప్రగాఢ విశ్వాసం.
- ఈ ఏడాది కూడా ఉగాది తరువాత ఈ జాతర జరుపుకోవలసి ఉంది

అక్షరాస్యత - నిరుద్యోగం:

ఈ గ్రామ అక్షరాస్యత రేటు 38.52%. పురుషుల అక్షరాస్యత 46.11% స్త్రీలు 31.04%. గ్రామ అక్షరాస్యులు 1614 అందులో పురుషులు - 959 మరియు స్త్రీలు - 655. గ్రామ నిరుద్యోగ రేటు 43.7%, గ్రామం లో పనిచేసే వారి రేటు 56.3%

## VI. తెలంగాణలో ఉద్యమం – పునర్నిర్మాణం:

తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ప్రభావం మా ఊరుపై చాలా ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కులమతాలకు అతీతంగా అన్ని కులవృత్తుల వారు, మహిళలు, విద్యార్థులు,

వయోజనులు మరియు వృద్దులు అందరూ భాగస్వాములు అయినారు. విద్యార్థులందరూ విద్యార్థి JAC గా ఏర్పడి ర్యాలీలు, నిరహర దీక్షలు, రాస్తారొకొలు నిర్వహించినారు. సకుల జనుల సమ్మెలో భాగంగా నిరవదికంగా అన్నీ వర్గాల ప్రజలు రోడ్ల పైకి వచ్చి బందులు, హర్తాళ్ నిర్వహించారు. రోడ్ల మీద వంట, వార్పు కార్యక్రమాలు, శవయాత్రలు నిర్వహించినారు. వివిధ వేషదారణలతో మండల కేంద్రానికి ర్యాలీగా వెళ్లి నిరాహార దీక్షలో వున్నా వారికీ సంఘీభావం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా వచ్చిన ఉపాధ్యాయ తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టిజెఎసి) కి ఘనస్వాగతం పలికి విజయవంతం చేసినారు. గవర్నమెంట్ అధికారులను, తెలంగాణ వ్యతిరేఖ పార్టీల నాయకులను గ్రామాలకు రాకుండా అడ్డుకోవడం జరిగింది. కళాకారులను, మేధావుల మా ఊరికి ఆహ్వానించి తెలంగాణ ధూమ్-ధామ్ కార్యక్రమాల్ని పెద్ద ఎత్తున నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి మా గ్రామ ప్రజలందరితో పాటు , చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు వచ్చి వారి సంగిభావాన్ని ప్రకటించి విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను తెలియజేయడం జరిగింది. పాఠశాలలో వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలను నిర్వహించి తెలంగాణ భావాజాలన్ని వ్యాపింపజేయడం జరిగింది. మా గ్రామానికి చెందిన Degree మరియు PG విద్యార్థులు కాకతీయ మరియు ఉస్మానియా యూనివర్సిటీ లలో చాలా చురుకైన పాత్ర ను పోషించినారు. సకల జనుల సమ్మెలో భాగంగా మా గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగులు చాల చురుకుగా పాల్గొన్నారు. మా గ్రామానికి చెందిన విద్యార్థులు, రాజకీయ నాయకులు, ఉద్యమ కారులపై ప్రభుత్వం ఎన్నో కేసులను పెట్టింది, అయినా భయపడకుండా చురుకుగా ఉద్యమం లో పాల్గొన్నారు. తెలంగాణ JAC పిలుపు మేరకు మా గ్రామం లో అన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ JAC నిర్వహించిన సాగరహరం లో మా గ్రామానికి చెందిన వ్యక్తులు పాల్గొని రబ్బరు బుల్లెట్లు, భాష్ప వాయువు ప్రయోగం వలన గాయాలపాలైనారు. రాత్రి వేళలలో ఉద్యమం లో అమరులైన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వత్తుల ర్యాలీలను నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రణబ్ ముఖర్జీ కమిటీ మరియు శ్రీ కృష్ణ కమిటీ సిఫారసులకు వ్యతిరేఖంగా ధర్నాలు, ర్యాలీలను నిర్వహించడం జరిగింది. ఈ విధంగా తెలంగాణ ఉద్యమం ప్రభావం మా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలపై

స్పష్టంగా కనిపిస్తుంది. అందరిలో ఐకమత్యం , సోదర భావం , భావజాల వ్యాప్తి , ప్రశ్నించే మనస్తత్వం పెంపొందింది.

**తెలంగాణ వచ్చిన తరువాత మా ఊర్లో కనిపిస్తున్నా మార్పులు:**

తెలంగాణ వచ్చిన తర్వాత మా గ్రామంలో సమూల మార్పులు జరిగినాయి.

<u>మిషన్ కాకతీయ</u> ద్వారా చెఱువు పూడిక తీత కార్యక్రమం జరిగింది. చెరువు కట్ట, తూము లకు మరమ్మతులు జరిగినవి. చెఱువు పూడిక తీత మట్టిని రైతులు తమ పంట భూములలో నింపడం వలన నేలలు సారవంతంగా ఏర్పడినవి. చెరువులో లోతు ఏర్పడి ఒకసారి నిండితే రెండు పంటలకు (వానకాలం మరియు వేసంగి) సరిపోతుంది. చెరువు కట్టకు ఉన్న పనికి రాని ముండ్ల పొదలకు, చెట్లను తొలగించడం జరిగింది. ప్రస్తుతం వరి పుష్కలంగా సాగుచేయబడి అత్యధికంగా మా గ్రామం లో వడ్ల దిగుబడి జరుగుతుంది.

<u>మిషన్ భగీరథ</u> ద్వారా ఇంటి ఇంటికి త్రాగు నీరు కల్పించబడుతుంది. పాలేరు జలాలను మరిపెడ ద్వారా మా గ్రామానికి అందించబడుతుంది. ఇంతకు ముందు మంచినీటి కొరకు చాలా ఇబ్బందులు ఉండేవి. ఇప్పుడు మంచినీరు కొరకు ఏలాంటి ఇబ్బందులు లేవు.

తెలంగాణ వచ్చిన తర్వాత వ్యవసాయ పంటలకు మంచి గిట్టు బాటు ధరలు కల్పించబడినవి. తెలంగాణ గవర్నమెంట్ వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం వలన కనీస మద్దతు ధరకు అమ్ముకునే వీలు ఏర్పడింది. నగదు కూడా సకాలంలో బ్యాంకు ఖాతాలలో ఎలాంటి మోసాలకు తావులేకుండా జమ అవుతుంది. మొక్కజొన్న కు కూడా ఈ విధమైన సౌకర్యం కల్పించబడింది.

<u>**రైతు బంధు**</u>, <u>**రైతు భీమా**</u> పథకాల ద్వారా వ్యవసాయం గిట్టుబాటు స్థాయి కి చేరింది. రైతు బంధు పథకం ద్వారా వచ్చే డబ్బుల తో రైతులు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేస్తున్నారు. ఈ విధంగా పెట్టుబడి వ్యయం ను ప్రభుత్వం అందించటం ద్వారా రైతు కు మిగులు ఏర్పడింది. రైతు భీమా పథకం ద్వారా అకస్మాత్తు గ మరణించిన

రైతుల కుటుంబాలకు 5,00,000/- నేరుగా నెల రోజుల లోపు వారి ఖాతాలలో జమ అవుతున్నాయి.

**కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్** పథకాల ద్వారా పేద ఇంటి ఆడపిల్లల తల్లిదండ్రులకు 1,00,116/- ఇవ్వడం వలన ఎంతో ఊరట లభిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా బాల్య వివాహాలు చాలా వరకు తగ్గుముఖం పట్టినాయి. మా ఊరిలో అనేక మందికి ఈ పథకం క్రింద లబ్ది జరిగింది.

**పల్లె ప్రకృతి** వనం ఏర్పటు ద్వారా మా గ్రామం వీధులు పచ్చని చెట్లుతో కళకళ లాడుచున్నవి. గ్రామం లో వీధుల వెంబటి ఇరువైపుల చెట్లు నాటి పెంపకం కొరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొనబడుతున్నాయి. ప్రస్తుతం గ్రామం లో ఆహ్లాదకరమయిన వాతావరణం ఏర్పడింది.

**క్రీడా ప్రాంగణం** ఏర్పాటు ద్వారా గ్రామం లో విద్యార్థులు, యువకులు కబడ్డీ, క్రికెట్ లాంటి ఆటలు ఆడుతున్నారు . మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది.

**పారిశుధ్యం** పట్ల ప్రత్యేకత శ్రద్ధ తీసుకోవడం జరిగింది. చెత్త ట్రాక్టర్ల ను గ్రామ పంచాయితి కి ఏర్పాటు చేయడం వలన వీధుల వెంబడి చెత్త లేకుండ వీధులు పరిశుభ్రంగా ఉంటున్నాయి.

**సిమెంట్ రోడ్లు మరియు సైడ్ కాల్వల** నిర్మాణం ద్వారా వర్షకాలంలో కూడా ఏలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ ప్రజలు ఆరోగ్యంగా వుంటున్నారు. ఇంకుడు గుంతల ద్వారా మురికి నీరు ప్రవాహం లేకపోవడం వలన దోమలు తగ్గి, జ్వరాలు తగ్గుముఖం పట్టినాయి.

**డంపింగ్ యార్డ్** నెలకొల్పడం మూలాన మా ఊరు పరిశుభ్రంగా వుంది.

**సోలార్ లైట్లను** నెలకొల్పడం వలన రాత్రి వేళలలో మా గ్రామ వీధులు కాంతులతో విరాజిల్లు తున్నాయి.

**వైకుంట ధామం** ఏర్పటు చేయడం వలన చనిపోయిన వ్యక్తుల దహన సంస్కారాలకు ఇబ్బందులు లేవు.

**బతుకమ్మ పండుగను** మా గ్రామం లో తెలంగాణ వచ్చిన తర్వాత ఎంతో వైభవంగా జరుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను సమకూర్చడం వలన బతుకమ్మ ప్రాంగణంలో బతుకమ్మ విగ్రహం నెలకొల్పబడింది. విద్యుత్ వెలుగులతో ఈ పండుగ ఎంతో

సంతోషంగా మా గ్రామ ఆడపడుచులు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఊరు నుండి ప్రాంగణం వద్దకు చేరుకొని సంతోషంగా జరుపుకుంటారు.

**బతుకమ్మ చీరల** పంపిణీ ద్వారా గ్రామంలోని ఆడపడుచులకు ప్రతి సంవత్సరం చీరలు అందించడం జరుగుతుంది.

**పించన్ పథకాలు** తెలంగాణ ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు 2,016/- మరియు 3016 /- పించన్ అందించడంతో వారు స్వయం సమృద్ధితో, సాధికారతతో జీవించగలుగుతున్నారు. ఒకప్పుడు వృద్ధులకు అన్నం పెట్టె విషయం లో కొడుకులు గొడవపడేవారు. ప్రస్తుతం వారి ముఖం లో ఆనందం వెళ్ళువిరుస్తుంది.

**కెసిఆర్ కిట్** పథకం ద్వారా మా గ్రామం లో చాలా మంది మహిళలు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవిస్తున్నారు. గవర్నమెంట్ ఆసుపత్రుల నుండి బి.పి, సుగర్ , జ్వరం , జలుబు , దగ్గు , టీ.బి , HIV , మూత్ర పిండాలకు సంబంధించిన వ్యాధులకు ఉచిత మందులను పొందుతున్నారు. ఉచిత వైద్య పరీక్షలు కూడా నిర్వహించబడుతున్నవి.

**కంటి వెలుగు** పథకం ద్వారా చాలా మంది ఉచిత కంటి ఆపరేషన్ లు మరియు కంటి అద్దాలను పొందటం జరిగింది.

**SRSP** కెనాల్ ద్వారా సాగునీరు మా గ్రామం వెంబడి కాలువలు, చెరువుల ద్వారా ప్రవహించడం వలన సాగు నీరు పుష్కలంగా లభ్యమయి పంటలు విరివిగా పండుతున్నవి.

**24 గంటలు ఉచిత విద్యుత్** సౌకర్యం వలన రైతులు రాత్రి వేళలో తమ పొలాలకు వెళ్లవలిసిన అవసరం లేకుండా పోయింది. అంతే కాకుండా మోటారు కాలిపోవటం, లో వోల్టాజి లాంటి సమస్యలకు పరిస్కారం లభించింది.

**గొర్రెల పంపిణి** కార్యక్రమం లో భాగంగా మా గ్రామ యాదవులు ఉచితంగా గొర్రెలను పొందటం జరిగింది.

**చేప పిల్లల** పంపిణి పథకం లో భాగంగా మా ఊరి చెరువు లో చేప పిల్లలను పోయడం వలన మత్స్యకారులు లబ్ది పొందుతున్నారు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మా ఊరిలోని ప్రతి కుటుంబం ఏదో ఒక పథకం క్రింద లబ్ది పొందింది. ఈ విధంగా మా గ్రామం ఈ రోజు అన్ని రంగాలలో సర్వతోముఖాభివృధి సాధించి మరిపెడ మండలంలో పేరుగాంచింది.

## VII. ఈ సమాచారం కోసం సంప్రదించిన వ్యక్తులు:

- వయో వృద్ధులను కలిసి వారి అనుభవాలను క్రోడీకరించడమైనది.
- తల్లిదండ్రుల అభిప్రాయాలను, ఆలోచలను పరిగణలోకి తీసుకొవడమైనది.
- స్వాతంత్ర్య సమరయోధులను కలిసి ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని సమాచారాన్ని సేకరించడమయినది.
- గ్రామ పురోహితుడిని కలిసి ఆలయల చరిత్రక నేపథ్యం, విశిష్టతను మరియు నిర్వహణ ను తెలుసుకోవడమైనది.
- గ్రామ సర్పంచ్ ని కలిసి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరియు తానంచర్ల గ్రామంలో వాటి అమలు తీరును మరియు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన  మార్పులను తెలుసుకోవడమైనది.
- గ్రామ పంచాయితీ కార్యదర్శిని కలిసి ఉపాధి హమీపథకం అమలు తీరు, చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ ల నిర్వహణ, వైకుంఠ దామాల నిర్వహణ, పల్లె ప్రకృతి , హరిత హరం అమలు తీరు మరియు గ్రామీణ పన్నుల వసూళ్ల వివరాలు తెలుసుకోవడమైనది.
- గ్రామ రెవెన్యూ అధికారిని (VRO) ని కలిసి గ్రామ సరిహద్దులు, విస్తీరణం, జనాభా, అక్షరాస్యత, నిరక్ష్యరాస్యత, పంట పొలాలు,కుష్కీ భూముల వివరాలు, గ్రామ శిస్తు వివరాలు మరియు గ్రామనికి సంబంధించిన ఆర్థిక సమాచారాన్ని సేకరించడమైనది.
- తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులు, మేధావులను, రాజకీయ నాయకులను కలసి ఉద్యమ నాటి పరిస్థితులను వారి పాత్రను తెలుసుకొని అవలోకనం చేసుకోవడమైనది.

- గ్రామ అంగన్వాడీ టీచర్ ని కలిసి ద్వారా గర్భిణీలకు మరియు బాలింతలకు సంబంధించిన వివరాలు మరియు అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ, వాటి ద్వారా గ్రామా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాల గురించి సమాచారం ను సేకరించడమైనది.
- ఆశ వర్కర్ల ను కలిసి గ్రామ ప్రజల ఆరోగ్యనికి సంబంధించిన సమాచారం సేకరించడమయినది. కరోనా సమయంలో మా ఊరి ప్రజలకు వీరి ద్వారా అందిన సేవలు ప్రశంసించదగినవి.